## హెూమియోపతి ఆస్పత్రిలో పండ్ల పంపిణీ



**హబ్సిగూడ, మార్చి 30 (నిఘా న్యూస్):** మాజీ శాసన సభ్యులు, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ జన్మదినం సందర్భంగా రామంతపూర్ ప్రభుత్వ హెూమియో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు ఉప్పల్ అసెంబ్లీ గిరిజన మోర్చా కన్వీనర్ బానోత్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా నాయకులు వేములకొండ సోమశేఖర్ గౌడ్, బొమ్మ గౌని రఘుపతి గౌడ్, వేములకొండ వెంకన్న గౌడ్, రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు పూజారి సోమయ్య గౌడ్, పూల కృష్ణ, గోల్డ్ వెంకటేష్ ఏ వీ చారీ, హబ్సిగుడ డివిజన్ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు అల్కాపూరి సురేష్, డివిజన్ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కట్టా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండగకు ఏర్పాట్లు పూర్తి : మంత్రి పొంగులేటి



**ఖమ్మం, మార్చి 30 (నిఘా న్యూస్):** రంజాన్ పండుగను సోమవారం జరుపుకోనున్న సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్రంలోని ముస్లింలందరికీ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజులు ఎంతో నిష్ఠతో ఉపవాసాలు ఉండి, ఆకలిదప్పుల విలువ తెలుసుకొని పవిత్రంగా జరుపుకునే ఈద్ ఇదని పేర్కొన్నారు. సహనం, త్యాగం, జాలి, దయ, సేవాగుణాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలనే దృఢ సంకల్పంతో పిల్లలు, యువతకు దిశా నిర్దేశం చేసిన మాసం ఇదని తెలిపారు. మహమ్మద్ ప్రవక్త (స) ఆదేశానుసారం అనాది నుంచి నేటి వరకు ఫిత్రా పేరిట ఆహారం, వస్త్రాలు, నగదు రూపంలో పేదలకు సాయం చేస్తూ వస్తోన్న సంప్రదాయం ఎంతో గొప్పదని మంత్రి పొంగులేటి అభివర్ణించారు. ఈద్గాలు, మసీదులలో ప్రత్యేక ప్రార్థనల నడుమ రంజాన్ పండుగను సంబురంగా జరుపుకోవాలని, ఈద్ ముబారక్ ఆత్మీయ శుభాకాంక్షలతో ఆనందం వెల్లివిరియాలని మంత్రి పొంగులేటి ఆకాంక్షించారు.

# మహతిలో ఘనంగా ఉగాది ఉత్సవం

### టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్



**తిరుపతి, మార్చి 30(నిఘా న్యూస్):** టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, సంక్షేమ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో ఆదివారం ఉగాది ఉత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా బెల్లంకొండ ఫణి కుమార్ శర్మ పంచాంగ శ్రవణం చేస్తూ తిథి, వార, నక్షత్ర, యోగ, కరణములను తెలుసుకోవడమే పంచాంగమన్నారు. పూర్వం రాజులు ప్రతిరోజూ పంచాంగ శ్రవణం చేసేవారని, ఇది ఎంతో పుణ్యఫలమని అన్నారు. శ్రీవేంకటేశ్వరుని భక్తితో సేవిస్తే అన్నీ శుభాలే కలుగుతాయన్నారు. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. అనంతరం ఆయా రాశుల వారికి ఈ సంవత్సరంలో కలిగే ఫలాలను తెలియజేశారు. అనంతరం పంచాంగ కర్తను శ్రీవారి ప్రసాదం, నూతన వస్త్రాలతో సన్మానించారు. ఆ తరువాత హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో మేడసాని మోహన్ అష్టావధానం నిర్వహించారు. ముందుగా ఎస్వీ సంగీత కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు చక్కగా మంగళధ్వని, ప్రార్థన వినిపించారు. ఆ తరువాత ఎస్వీ ఉన్నత వేదాధ్యయన సంస్థ ఆధ్వర్యంలో వేదపండితులు వేదస్వస్తి నిర్వహించారు. ఈ సందర్భంగా అందరికీ ఉగాది పచ్చడి, ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డిపిపి కార్యదర్శి రఘునాథ్, ప్రోగ్రాం అధికారి రాజ గోపాలరావు, సంక్షేమ విభాగం డెప్యూటీ ఈవో ఆనందరాజు, ఇతర అధికారులు, ఉద్యోగులు, పుర ప్రజలు పాల్గొన్నారు.

### సర్వ మతాల సారాంశం...

# మనుషులంతా సోదర భావంతో మెదలాలి



### మధిర తహశీల్దార్ రాంబాబు

**మధిర,మార్చి 30(నిఘా న్యూస్):** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీక అని తహశీల్దార్ రాళ్ల బండి రాంబాబు అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని మధిర పట్టణం షాదీకాలంలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో తహశిల్దార్ రాంబాబు, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ పాల్గొన్నారు. అనంతరం ఉపవాస దీక్షలతో ఉన్న ముస్లిం సోదరులకు తహశిల్దార్ రాంబాబు, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, సూరంశెట్టి కిషోర్ ఫలహారాలు తినిపించారు. ఈ సందర్భంగా తాహశిల్దార్ రాంబాబు మాట్లాడుతూ ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు అన్ని మతాలు చెప్పేది ఒకటేనని మనుషులంతా సోదరా భావంతో ఉండాలని చెప్పారు. ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, వివిధ వాదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బలబద్రపురం బీటీ రోడ్డు పనులు పరిశీలించిన ఎమ్మెల్యే



**జగ్గంపేట, మార్చి 30 (నిఘా న్యూస్):** గత వైసీపీ ప్రభుత్వంలో చెరువులను తలపించిన రోడ్లకు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మోక్షం కలిగింది. ముఖ్యంగా జగ్గంపేట నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి రోడ్లను తారు రోడ్లు గాను, సిమెంట్ రోడ్లు కోట్లాది రూపాయలతో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సారధ్యంలో పనులు సాగుతున్నాయి. ముఖ్యంగా రాజుపాలెం, రామవరం రోడ్డు, రాజపూడి, మన్యం వారి పాలెం రోడ్డు, జే కొత్తూరు, బలబద్రపురం రోడ్డు పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఆదివారం కొత్తూరు బలబద్రపురం రోడ్డు పనులను పరిశీలించి నాణ్యత ప్రమాణాలతో ఎక్కడ రాజీ లేకుండా రోడ్డు పనులు పూర్తి చేయాలని అధికారులు ఆదేశించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, జీను మణిబాబు, చల్లా రామ్మూర్తి, పంచాయతీరాజ్ డిఇ ఉమ శంకర్, జెఇ నారాయణమూర్తి, ఎంపీడీవో చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అంబర్ పేటలో పంచాంగ శ్రవణం



**అంబర్‌పేట్, మార్చ్ 30(నిఘా న్యూస్):** శ్రీ విశ్వావసు నామ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని అంబర్ పేట దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం పంచాంగ శ్రవణ కార్యక్రమం జరిగింది. దేవాలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో శ్రీ తాతాభట్ల కిరణ్ కుమార్ శర్మ పంచాంగ శ్రవణాన్ని వినిపించారు. వినిపించారు .ఈ కార్యక్రమంలో బాగ్ అంబర్ పేట్ కార్పొరేటర్ పద్మ , మాజీ కార్పొరేటర్ పద్మావతి రెడ్డి , మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ, శ్రీకాంత్ గౌడ్ , కమిటీ సభ్యులు వై శంకర్ గౌడ్ కుచ్చలకంటి దుర్గా ప్రసాద్ రెడ్డి ,గడ్డం లక్ష్మణ్ గౌడ్ , బింది మల్లిఖార్జున్ గౌడ్ , చంగలి సుధాకర్ ,దొమకొండ కిషోర్ , గడ్డం శ్రీధర్ గౌడ్,నాయకులు శంభుల శ్రీకాంత్ గౌడ్, చింతల శ్రీనివాస్ ముదిరాజ్ , మోర పాండు ముదిరాజ్ , గడ్డం శశిధర్ గౌడ్, జెల్లీ శ్రీమంత్ గిరి ,బింది శశికాంత్ , సందీప్ గౌడ , రంగ ప్రదీప్ బాలు తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంపొందిస్తాయి



**సైనిక్‌పురి, మార్చి 30 (నిఘా న్యూస్):** మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ దావత్ - ఏ - ఇఫ్తార్ విందు కార్యక్రమం ఉంటుందని డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాకాల రాజన్న అన్నారు. ఆదివారం బిజెఆర్ కాలనీలో ఏర్పాటు చేశారు. అనంతరం సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన జై జవాన్ కాలనీ లోని మస్జిద్-ఎ-నూర్-ఎ-ఇలాహి ముస్లిం సోదరులు షేక్ మొహిద్దీన్ సాహెబ్, ఎస్.ఎ. రహీమ్, అబ్దుల్ సత్తార్, ఖాదర్ వలి, ఖాసీం అలీ, తాహెర్ పాషా, మెహబూబ్ పీర, అల్లా బక్ష్, దస్తగిరి, అక్బర్, హుస్సేన్ అలీ, జాకీర్ పాషా, సర్వర్, అఫ్జల్ లను సన్మానం చేసి ఫ్రూట్ బాస్కెట్స్ అందచేశారు.

అనంతరం కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాకాల రాజన్న మాట్లాడుతూ రంజాన్ మాసం పవిత్రమైన మాసం అన్నారు. రంజాన్ మాసంలో కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేపడుతారని అన్నారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. ఇఫ్తార్ విందుతో సోదరభావం పెంపొంది లౌకిక విలువలు కాపాడుతూ ప్రజల మధ్య ఐక్యత భావం పెంచుతుందంటారు. చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయమన్నారు. అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రంగాల్లోనూ తెలంగాణలో పురోగమించేలా, దేశంలోనే అగ్రరాజ్యంగా ఆవిర్భవించాలని కోరుతూ పవిత్ర రంజాన్ మాసంలో ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని ఆయన ముస్లిం సోదరులకు విజ్ఞప్తి చేశారు. రంజాన్ ఇఫ్తార్ విందుల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందని, ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో ప్రధాన మసీదుల్లో ఇఫ్తార్ వేడుకలకు నిధులను కేటాయించిందని తెలిపారు. ఈ సందర్భంగా ముస్లింలకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాకాల రాజన్న రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బి సి సెల్ అధ్యక్షుడు పాతకోటి రామలింగం, చిందం బాల్ నర్సింహ, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సందీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మన చేతుల్లోనే మన ఆరోగ్యం

### నాంపల్లి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాజియా నౌషీన్ సిద్ధిఖా



**హైదరాబాద్, మార్చి 30 (నిఘా న్యూస్):** మనం తినే ఆహారపు అలవాట్లు, జీవనశైలి పైననే ఆరోగ్యం ఆధారపడి ఉందని నాంపల్లి ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాజియా నౌషీన్ సిద్ధిఖా వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోషక విలువలు కలిగిన ఆహారం సమయానుసారంగా సమతుల్యంగా తీసుకోవడం జీవన విధానంలో అలవాటుగా చేసుకోవాలని సూచించారు. ఒత్తిడికి గురికాకుండా సంయమనం పాటించి రోజువారి పనులను ప్రణాళిక ప్రకారంగా చేసుకోవాలని కోరారు. వేసవి తీవ్రత రోజు రోజుకి పెరుగుతున్న తరుణంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ వహించి, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. వేసవి కాలంలో కొబ్బరి నీరు త్రాగడం, మజ్జిగ, నిమ్మరసం, పుచ్చకాయ, నీరు అధికంగా ఉండే పండ్లు తప్పనిసరి తీసుకోవాలని పేర్కొన్నారు. ఇవి శరీరానికి చల్లదనాన్ని ఇస్తాయని స్పష్టం చేశారు. ప్రతిరోజు కనీసం 30 నిమిషాల పాటు వ్యాయామం చేయాలని తెలిపారు. తద్వారా శరీర ఆరోగ్యంతో పాటు, మానసిక స్థితి మెరుగుపడుతుందని స్పష్టంగా వివరించారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముందస్తుగా ఆసుపత్రి డాక్టర్లకు, వైద్య సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.

# జేఎంసి ట్రస్ట్ చలివేంద్రాలు ప్రారంభం

### కొడుకుతో కలిసి హాజరైన ఎమ్మెల్యే ఆరణి




**తిరుపతి, మార్చి 30(నిఘా న్యూస్):** నగరంలో జేఎంసి ట్రస్ట్ ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. ఆదివారం సాయంత్రం వైకుంఠపురం సర్కిల్ లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తన తనయుడు జగన్ తో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం పాత మున్సిపల్ ఆఫీసు, సత్యనారాయణపురం సర్కిల్ లోని చలివేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. తమ సొంత ట్రస్ట్ అయిన జేఎంసి ఎంతో కాలంగా పేద ప్రజల దాహార్తి తీర్చడంలో సేవలు అందిస్తోందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. నగరంలో మూడు ప్రధానకూడళ్ళలో చలివేంద్రాలను జేఎంసి ట్రస్ట్ ప్రస్తుతం ఏర్పాటు చేసిందని త్వరలో మరిన్నిటిని ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. జలదాతగా తనకున్న పేరును తిరుపతిలోనూ సార్థకత చేసుకుంటానని ఆయన చెప్పారు. తిరుపతి ప్రజలకు ఈ వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా ముందుజాగ్రత్త చర్యలు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్ నరసింహాచ్చారి, దొడ్డారెడ్డి శేఖర్ రెడ్డి, తిరుత్తుని వేణుగోపాల్, దూది శివ, రాజారెడ్డి, మహేష్ యాదవ్, యువరాజ్ రెడ్డి, శ్రావణ్, బాలసుబ్రమణ్యం అయ్యంగార్, జీవకోన సుధా, పురుషోత్తం, సురేష్, వీరా, జానకిరామ్ రెడ్డి, బలరామ్, సునీల్,ఆళ్వార్ మురళీ,వూసా మాధవ రావు , బత్తెన మధు, బాలాజీ, సునీల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

తాజా వార్తలు క్రీడలు బిజినెస్ సినిమా విడియోస్
ఈ పేపర్ నిఘా టీవి బులిటెన్ ప్రతిరోజు

ఇవన్నీ కలం నిఘా పాఠకులకోసం -
మీ కలం నిఘా వెబ్ సైట్‌లో ఉచితంగా చూడవచ్చును
ఈ అవకశాని పాఠకులు సద్వినియోగం
చేసుకోవాలని మనవి

మా వైబ్ సైట్
Http//WWW. KALAMNIGHA.COM